# ప్రేమ శపిస్తుంది!

శ్రీమతి
గరికిపాటి
లక్ష్మనరసమ్మగారు

కుక్క...అల్లారుముద్దుగా పెంచుకున్ననాబాబి! ఏదీ? ఇంట్లోనించి తరిమివేయబడ్డది...దొరకక దొరకక దొరికింది పెంచుకోటాని కా కుక్క. ముద్దుగా 'బాబీ' 'బాబులూ'అని పిలుచుకునేదాన్ని ...అత్తవారింటికది యెందుకని ఇంటనే విడిచి వెళ్ళాను...అప్పుడు బాబియేడ్చింది. క్రూరకర్మను, పెడచెవినిపెట్టి వెళ్ళాను. ..

ప్రేమభిక్షుకై వెళ్లిననేను తిరస్కృతనైనాను. తండ్రిచేసిన వాగ్దానాలన్ని నెరవేర్చకపోయెనట. అదీ కారణము. తండ్రిచర్య నాకు నయిష్టమేగా. అతని యెడల నేను నలుకజెందితినిగా ... ..ఏనాడునన్ను ఆతనికి ధారవోసికొంటినో ఆనాడే యాతనిదాననై తండ్రికి దూరమైనాను—ఆయనమీద కోపమున 'నావస్తువును నాజీవితమున కానందమును పోద్రోసి కొనుచున్నాను'అని తెలియక వెడలనంటినాడు ..

ప్రేమ యెచ్చట నిక నాకు. ఆ .నా బాబు లున్నదిగా ఇంటికిపోగానే నాస్థితిచూసి వాపోయి ఓదార్చి సంతసపెట్టుననుకున్నాను .ఏది? బాబి?— దాని తల్లికి పిచ్చియెత్తిన నదియేమిచేసినది? అది దానితప్పా! అమ్మ దాన్ని తిండిపెట్టక వెళ్లగొట్టిందిట. అది వాకిలివీడక, ఏమీ తినక, నన్నే—నన్నే, శపించుచూ ఆర్చిఆర్చి ప్రాణములు వాసిందిట... బాబీ! నువ్వేధన్యవు. ప్రేమలేనియెడ జీవితసమాప్తియే మెరుగని యెరిగినావు. ప్రేమబంధాల్ని తెగగొట్టితే ప్రేమ యెదురుతిరిగి శపిస్తుంది!